بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 26.05.2023 (Telugu)**

# స్వచ్ఛమైన ఇస్లామీయ ఖిలాఫత్‌ను బలపర్చు పలు విశ్వాసభరిత సంఘటనల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 26.05.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

నువ్వు ఈ ప్రపంచమును విడిచివెళ్లే సమయము ఆసన్నమైనదని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా సమాచారము అందించినప్పుడు వారు (అ) జమాఅత్‌నుద్దేశించి ఇట్లనిరి. అల్లాహ్ తఆలా రెండు రకాల శక్తిని ప్రదర్శిస్తాడు. మొదటిది: స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. రెండవది: ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తూ ఇక వీరి పని అయిపోయిందని భావిస్తారు, ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసిస్తారు. సంఘ సభ్యులు కూడ కలవరపడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును, కొందరు దురదృష్టవంతులు మతభ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ తాలా రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు, కూలిపోయే సంఘాన్ని ఆదుకుంటాడు. కావున చివరి వరకు సహనము వహించువారు అల్లాహ్ యొక్క ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హు గారి సమయంలో ఈ విధముగానే జరిగింది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం, అకాల మరణముగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రష్టులైనారు. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హును ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనము చూపి, నాశనమయ్యే ఇస్లాంను రక్షించి, ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తి చేసినాడు. وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْ بَعْدِ خَوْفِهِمْ أَمْنًا (అన్నూర్ సూక్తి-24:56) అనగా భయస్థితి తరువాత మళ్ళీ వారి పాదములను మేము స్థిరపరుస్తాము.

హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలములోను ఇలాగే జరిగింది. వారు (అ.స) తన వాగ్దానము ప్రకారం ఇస్రాయీల్ సంతతిని గమ్యస్థానానికి చేర్చక ముందే ఈజిప్ట్ మరియు పాలస్తీన మార్గమధ్యలో మరణించారు. వీరి మరణంతో ఇస్రాయీల్ సంతతిలో దుఃఖ సముద్రములు ప్రవహించెను. ఈ అకాల మరణ దుఃఖముతో, హజ్రత్ మూసా అలైహిస్సలాం అకస్మాత్తు ఎడబాటుతో ఇస్రాయీల్ సంతతి వారు నలుబది దినముల వరకు రోధించిరి.

మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది, అది ప్రళయ దినము వరకు ఉంటుంది. అయితే నేను వెళ్ళనంతవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు.

అది ఎల్లప్పుడు మీతో ఉంటుంది. ఈ దైవ వాగ్దానము **బరాహీనే అహ్మదియ్యా**లో గలదు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అస్తమించినప్పుడు అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు హజ్రత్ మౌలానా నూరుద్దీన్ (రజి) గారి హస్తమున జమాఅత్‌ను ఏకం చేసెను. అన్జుమన్ చేతిలో పాలన వుండాలని కొందరు ఆశించిరి. కాని వారు (రజి) ఉక్కు చేతులతో ఈ పీడనమును అంతమొందించిరి. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఖిలాఫత్ పీఠమును అధీష్టించిరి. ఈ సందర్భమున కూడ దాంబికులు జమాఅత్‌లో విభేదము సృష్టించుటకు ప్రయత్నించిరి. కాని అల్లాహ్ తఆలా విశ్వాసుల సంఘమును ఒక్క చేతిలో ఏకం చేసెను. తద్వారా వ్యితిరేకులు విఫలమై సఫలము సాధించలేక పోయిరి. వారు (రజి) మృతి చెందిన తర్వాత తృతీయ ఖిలాఫత్ కాలము ప్రారంభమైనది. అనంతరం నాలుగవ ఖిలాఫత్ కాలము ప్రారంభమైనది.

అనంతరం హుజూరె అన్వర్ ఎంతో వినయము, నిరాడంబరతను ప్రదిర్శస్తు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నన్ను ఈ పదవిలో నియమించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానము ప్రకారము జమాఅత్‌ను ప్రగతిపథంలో నడిపించెను. విభేదము సృష్టించుటకు శత్రువు అనేక ప్రయత్నములు చేసెను. అహ్మదీయులను హతమార్చి అమరులుగా చేసిరి, ప్రాపంచిక ఆశలు చూపిరి. అయినను అల్లాహ్ తఆలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అహ్మదీయుల విశ్వాసము, నమ్మకమును పెంచుతూనే పోయెను.

ఖిలాఫత్‌తో అహ్మదీయులకు గల అనుబంధమును కేవలం అల్లాహ్ తఆలాయే సృష్టించగలడు. జమాఅత్ సభ్యులకు ఖిలాఫత్‌తో ఉన్న మరియు వర్తమాన ఖలీఫాకు జమాఅత్‌తో ఉన్నటువంటి ఈ అనురాగ, వినయముతో కూడిన అనుబంధమును కలిగించుట ఏ మానవునికి సాధ్యము కాదు. నేను ఏ దేశములో పర్యటించినా అక్కడ ఇటువంటి దృశ్యములు దర్శనమిస్తాయి. ఇవి ఏదో చెప్పుకొంటున్న మాటలు మాత్రమే కాదు. ఇప్పుడు కెమరా కన్ను సైతం వీటిని భద్రపరుస్తున్నది. ఎమ్.టి.ఏ. ఈ దృశ్యమును ప్రసారం చేస్తూ వుంటుంది. అల్లాహ్ తఆలా ఆచరణ సాక్ష్యము మీకు తోడుగా ఉన్నదని శత్రువు కూడ అంగీకరించక ఉండలేక పోతున్నాడు. ఇంకా ఖిలాఫత్‌తో వినయము, విశ్వసనీయతను ప్రదర్శిస్తు నాకు వేలాది ఉత్తరములు వస్తుంటాయి. అల్లాహ్ తఆలా స్వయంగా ఎలా ప్రజలను ఖిలాఫత్‌తో జోడిస్తున్నాడు, ఎలా వారి హృదయములలో ఖిలాఫత్ పట్ల ప్రేమను కలిగిస్తున్నాడో తెలుపుటకు ఉదాహరణగా కొన్ని ఉత్తరమును నేను మీకు వినిపిస్తాను.

తన్జానియా నుండి ఒక ముఅల్లిమ్ ఇట్లు వ్రాసిరి. ఒక రోజు ఫజ్ర్ నమాజ్ తర్వాత మస్జిద్ మెట్లపై ఒక మహిళను చూశాను. నేను దుఆ చేయించుకొనుటకు వచ్చానని ఆమె నాకు చెప్పెను. అహ్మదియేతరులలో మంత్రము, దురూద్ ఆచారమున్న విషయము తెలిసినదే. కావున మేము ఆమెకు జమాఅత్ బోధన తెలుపడంతో పాటు దుఆ కూడ చేయించాము. ఆ మహిళ ఇట్లు తెలిపెను. నాకు స్వప్నములు వస్తుంటాయి. వాటిలో పెద్ద గడ్డమున్న ఒక వ్యక్తి నాకు ధర్మము బోధిస్తుంటారు. కావున ఆమెకు జమాఅత్ పరిచయం చేయబడెను. అనంతరం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం, ఖలీఫాల చిత్రములు చూపబడెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఈ సత్యమూర్తులే నా స్వప్నములో వస్తుంటారని ఆమె వెల్లఢించిరి.

ఇండోనేషియాలోని ఒక ప్రాంత నివాసులు ఆబ్దుల్లాహ్ గారికి జమాఅత్‌తో సంప్రదింపులుండెను. మన ప్రచారకులతో సామీప్యము ఉన్నందున వ్యతిరేకులు వారిని నిందించి, తమ మస్జిద్‌లోనికి రాకూడదని

నివారించిరి. తనను నాశనము చేయు సుడిగుండములో చిక్కుకున్నట్లు వారు ఒక స్వప్నములో చూచిరి. అనంతరం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఈ సత్యమూర్తులే నన్ను ఆ సుడిగుండము నుండి రక్షించరని తెలిపిరి. ఇలాగే వారి కుమారుడు కూడ స్వప్నము చూసిరి. తర్వాత ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ), ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ), నా చిత్రములను చూచి వీరే నన్ను రక్షించిరని తెలిపెను. అబ్దుల్లాహ్ గారు తమ కుటుంబసభ్యులతో సహా బైఅత్ చేసిరి.

మాలీలోని ఒక స్త్రీ అహ్మదీ కాక ముందు స్వప్నములో రెండు శబ్దాలను వినే వారు. ఒకటి తిలావత్ (పవిత్ర ఖుర్ఆన్ పఠనము) కాగా మరొకిటి అక్కడి ముఅల్లిమ్ ధ్వని. జమాఅత్ రేడియో ద్వారా నా ఖుత్బాలతో పాటు ఇతర కార్యక్రమాలను వినగా ఈ ధ్వనులనే నేను వినేదానినని తెలిపిన అనంతరం బైఅత్ చేసిరి.

కేమరూన్‌లోని ఒక నవయువకుడు ఇట్లు తెలిపెను. కొన్ని సంవత్సరముల క్రితం స్వప్నములో ఇద్దరు మహా పురుషులను చూశాను. కొన్ని రోజుల తర్వాత బాజారులో ఒక నవయువకుడు జమాఅత్ Pamphlet (కరపత్రముల)ను పంచుతున్నట్లు వారు చూసిరి. అతను స్వప్నములో తిలకించిన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చిత్రము కూడ ఆ కరపత్రములో ఉండెను. కావున అతడు జమాఅత్‌ను సంప్రదించి, లిటరేచర్ చదివెను. రెండవ చిత్రము చూడగా అది వర్తమాన ఖలీఫాది. వీరే స్వప్నములో నన్ను నమాజ్ చదివించాలని చెప్పిరని అతడు వెల్లడించెను. నేను అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత ఈ ప్రాంత చీఫ్ మృతి చెందగా నేను ఈ ప్రాంతానికి చీఫ్‌గా నియమించబడితిని. ఈ శుభములన్నియు జమాఅత్‌లో చేరినందుకే నాకు లభించాయని అతడు తెలిపెను.

గనీబసావ్‌లోని ఒక మహిళ ఆయిషా మారియా గారి ఇద్దరు కుమారులు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వీరి పెద్ద సోదరుడు జమాఅత్‌కు విరోధిగా ఉన్నారు. వారే వీరి కుటుంబమును పోషిస్తున్నారు. మీరు అహ్మదియ్యత్‌ను వీడనిచో నాకు మీకు ఎలాంటి బంధుత్వము వుండదని వారు హెచ్చరించిరి. అల్లాహ్ తఆలా ఉనికి మాకు సరిపోవును. మేము అహ్మదియ్యత్‌ను వీడమని కుమారులు తేల్చి చెప్పిరి. రెండు రోజుల తర్వాత తెల్లని దుస్తులు ధరించిన తెల్లటి గడ్డము గల ఒక వ్యక్తి స్వప్నములో ఇట్లు అభయమిచ్చిరి. చింతించకుము, నీ కుమారులే అందరికంటే గొప్ప స్థాయిలో వుందురు. ఉదయం కాగానే ప్రచారకుని వద్దకు వెళ్లి నా చిత్రమును చూచి ఈ సత్యమూర్తులే నాకు స్వప్నములో దర్శనమిచ్చిరని చెప్పి బైఅత్ చేసిరి. వీరు బైఅత్ తర్వాత ఎంతో క్రియాశీల అహ్మదీ మహిళగా మారినారు.

కెన్యాలోని ఒక ప్రాంతము భాటీలో అధికంగా క్రైస్తవులున్నారు. ముహమ్మద్ అబ్దీ నామము గల వ్యక్తి జమాఅత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వారు. వారొక రోజు మా సెంటర్‌లో నమాజ్ కొరకు వచ్చిరి. వారికి జమాఅత్ గురించి పరిచయం చేయబడెను. కొన్ని రోజుల తర్వాత ముఅల్లిమ్ గారి ఇంటికి రాగా అక్కడ ఎమ్.టి.ఏ.లో నా ఖుత్బా ప్రసారమగుతుండెను. ఖుత్బా ముగియగానే బైఅత్ చేయాలని మాట్లాడసాగిరి. కారణము అడగగా ఇట్లు తెలిపిరి. గత రాత్రి నిద్ర లేవగానే ఇంటి ఆవరణలోకి వచ్చితిని. అప్పుడు ఆకాశములో ప్రకాశిస్తున్న వస్తువును చూశాను. అది నన్ను తీవ్రంగా ప్రభావితం చేసి నన్ను భయభ్రాంతికి గురి చేసెను. ఈ ఖుత్బా వినగానే రాత్రి చూసిన చిత్రము పూర్తి అయినది. వారు మొత్తం కుటుంబముతో సహా జమాఅత్‌లో చేరినారు.

సీరాలియోన్‌లో ఇబ్రాహీమ్ నామము గల ఒక వ్యక్తి ఎమ్.టి.ఏ.లో నా ఖుత్బాలు వినిరి.

అనంతరం మౌల్వీలు చెప్తున్న విషయములు పచ్చి అబద్ధమని బహిరంగంగా చెప్పడం మొదలు పెట్టిరి. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ తమ ఖుత్బాలో పవిత్ర ఖుర్ఆన్, హదీసులను ప్రస్తావిస్తున్నట్లు నేను స్వయంగా విన్నాను. వారి కలిమా (వాక్యము) కూడ అదే. కావున అహ్మదియ్య జమాఅత్ బూటకము కాదని ప్రకటిస్తు అతను అహ్మదియ్యత్ స్వీకరించాడు.

కాంగోకన్హాసాలో ఒక వ్యక్తి అహ్మద్ గారు తమ కుటుంబములోని ఎనిమిది మంది సభ్యులతో బైఅత్ చేశారు. అనంతరం ప్రచారము కూడ మొదలు పెట్టారు. ఫలితముగా 62 మంది అహ్మదీయులుగా మారారు. వీరు అహ్మదీ అగుటకు వర్తమాన ఖలీఫా, ఖిలాఫత్ వ్యవస్థ ప్రధాన కారణంగా మారెను. తర్వాత వీరి ప్రచారము వలన కూడ జమాఅత్ చాలా పెరిగినది.

కాంగోకన్హాసా అమీర్ గారిట్లు వ్రాసిరి. కాంగోలో జమాఅత్ రేడియో స్టేషన్తో పాటు ఇంకా 23 వివిధ రేడియో స్టేషన్లలో సంస్కరణ, ప్రచార కార్యక్రమాలు, ఖుత్బా జుమా ప్రసారమవుతుంటాయి. ఒక స్థానిక క్రైస్తవ వైద్యుడు ఇట్లనెను. నేను క్రమం తప్పకుండా ఖుత్బా వింటాను. అధికాధికముగా ప్రజలు ప్రయోజనము పొందుటకు స్థానిక భాషలో దీనిని అనువదించాలని నేను మనవి చేస్తున్నాను. ఈ విధంగా అల్లాహ్ తఆలా ఇస్లాం, అహ్మదియ్యత్ సందేశమును అందించుటకు ఏర్పాట్లు చేసెను.

హుజూరె అన్వర్ ట్రినిడాడ్, కిర్ఘిజిస్తాన్, పేరాగోయె, బంగ్లాదేశ్ సంఘటనలను కూడ ప్రస్తావించి ఇట్లనిరి. రాబోవు కాలములో వారు కూడ సత్యమును అవగతం చేసుకొందురు, వీరు కూడ అహ్మదియ్యత్ను గుర్తింతురు. ఖిలాఫత్ శుభములు కొనసాగును.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాసునిగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అవతరించి ఈ సమాజములో ఐక్యతను సృష్టించవలసి ఉండెను. కావున అహ్మదియ్యత్ ఖిలాఫత్ను అల్లాహ్ తఆలా బలపరుస్తున్న విషయము దాని సత్యమునకు సాక్ష్యముగా నిలుస్తుంది. కఠిన పరిస్థితులు ఎదురైనను కేవలం అహ్మదియ్య ఖిలాపత్ మాత్రమే ప్రపంచమంతటా ఇస్లాం ప్రగతి, ప్రచార పని చేస్తున్నది. ఇది అల్లాహ్ తఆలా ఆచరణీయ సాక్ష్యమునకు నిదర్శనం.

అల్లాహ్ తఆలా వాగ్దానము, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ప్రవక్తుత్వ విధానములో ఏర్పడిన ఈ ఖిలాఫత్ ప్రళయ దినము వరకు కొనసాగును, శాశ్వతంగా నడుచును. ఏ శత్రువు కూడ దీనికి నష్టము కలిగించలేదు. కావున తమ విశ్వాసములో జ్యోతిని వెలిగించుకోండి, తమను తాము ఖిలాఫత్తో జోడించండి, ఇందుకు ఎటువంటి త్యాగానికైనా వెనుకాడ కండి. అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక! ఆమీన్.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ

اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔

عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ

لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*